


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 12 ఆగస్టు 2025 - పేజీలు 8


## ఏపీలో హై రైజ్ భవనాలకు
# 72 గంటల్లో పర్మిషన్



ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణాల అనుమతుల్ని ప్రభుత్వం తేలిక చేస్తోంది. ఇప్పటికే ఐదు అంతస్తుల వరకూ సెల్ఫ్ డిక్లరేషన్ తో ఆన్ లైన్ లోనే అనుమతులు తీసుకునే అవకాశం కల్పించింది. ఇప్పుడు బహుళ అంతస్తుల నిర్మాణాల అనుమతుల్ని కూడా సులభతరం చేస్తోంది. పట్టణాభివృద్ధిని వేగవంతం చేయడానికి , "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"ను ప్రోత్సహించడానికి బహుళ అంతస్తుల భవనాలకు 72 గంటల్లో అనుమతులు ఇవ్వడానికి కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ను ప్రవేశపెట్టింది. ఈ విధానం 12 అంతస్తులు లేదా అంతకంటే ఎక్కువ ఉన్న భవనాల నిర్మాణ అనుమతులను 72 గంటల్లో జారీ చేయడానికి ఉపయోగపడుతుంది.

నెలల తరబడి జాప్యం అయ్యే అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళగిరిలోని డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ కార్యాలయంలో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. ఇక్కడ 72 గంటల సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ లో అనుమతులను జారీ చేస్తారు. అర్బన్ లోకల్ బాడీస్ , అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ వద్ద ఎలాంటి జాప్యం లేకుండా చేస్తారు. హై-రైజ్ భవన ప్రతిపాదన సమర్పించిన వెంటనే, DTCP, సంబంధిత కమిషనర్/వైస్-ఛైర్‌పర్సన్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ హెడ్‌కు ఆటోమేటెడ్ ఇన్ఫర్మేషన్ మెసేజ్ వెళ్తుంది. కమిషనర్ , టౌన్ ప్లానింగ్ సెక్షన్ హెడ్ 36 గంటల్లో సైట్‌ను సందర్శించి అనుమతుల ప్రక్రియ ప్రారంభిస్తారు. ప్లానింగ్ సెక్షన్ హెడ్ DTCP కార్యాలయంలో స్క్రూటినీ కమిటీ సమావేశంలో పాల్గొని, 72 గంటల్లో అనుమతులను ఖరారు చేస్తారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ఒకే విధానంలో అనుమతులు లభించేలా సులభతరం చేయడం వల్ల పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచవచ్చని ప్రభుత్వం నమ్ముతోంది.

## చేనేత మగ్గానికి ఊపిరిపోశాం



- చెప్పింది చెప్పినట్లు అమలు చేశాం
- సీఎం చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేనేత మగ్గానికి ఆయువుపోసి, నేతన్న జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చింది సీఎం చంద్రబాబు నాయుడు మాత్రమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఎన్నికల సమయంలో చేనేతలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సందర్భంగా సోమవారం స్థానిక వీవర్స్ కాలనీ పదో లైను సీఎం నసీర్ ఆధ్వర్యంలో చేనేత కుటుంబాలు సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నేతన్న భరోసా పథకం ద్వారా ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఇది చేనేత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని

మిగతా 3లో..

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి



### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, ఎలాంటి సందర్భంలో కూడా బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకూడదని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి,ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు ప్రజల నుండి 225 పిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టరు ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటిషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మరో 24 గంటల్లో గడువు ముగిసే పిటిషన్లు బియండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్ళకుండా

మిగతా 3లో..

## అంతరిక్షంలో పర్యటించి వచ్చిన బండ్ల శిరీషను అభినందించిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** అంతరిక్షంలో పర్యటించి వచ్చిన పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామానికి చెందిన బండ్ల శిరీషని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అభినందించారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శిరీష యరపతినేని కలిశారు. అమెరికాలో నివాసం ఉంటున్న శిరీష 2023లో రెండు రోజులు అంతరిక్షంలో గడిపిన సంగతి తెలిసిందే ఆమె ధైర్య సాహసాలను యరపతినేని ప్రశంసించారు. శిరీష విజయం యువతకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు.

## ట్రాఫిక్ నియంత్రణకు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

**– జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అన్నారు. సోమవారం ఉదయం నగరంలోని పలు కీలక ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులు తప్పక పాటించాలన్నారు. అనంతరం కంకర గుంట అండర్ పాస్, శంకర విలాస్ సెంటర్, డొంక రోడ్డు, మూడు వంతెనలు, రంగా బొమ్మ సెంటర్, కొత్తపేట శివాలయం సెంటర్, డిమార్ట్ సెంటర్, నాజ్ సెంటర్, ఉమెన్స్ కళాశాల రోడ్డు, ఎంటిబి సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాపార సముదాయాలు కస్టమర్లకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, వాహనదారులు రోడ్డుపై కాకుండా నిర్ణీత పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు నిలిపేలా చూసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్, వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య, ట్రాఫిక్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో త్వరలో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయనున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కాకాని రోడ్ వై జంక్షన్ నుండి ఆటోనగర్ వరకు స్మార్ట్ బజార్ ఏర్పాటుకు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు వారి ఉత్పత్తుల విక్రయానికి స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయడానికి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా గుంటూరు నగరంలో కూడా పలు ప్రాంతాలను పరిశీలించి, అనుకూలమైన ప్రాంతాన్నిబజార్ల ఏర్పాటుకు ఫైనల్ చేస్తామని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్లలో మెప్మా ద్వారా శిక్షణ పొందిన డ్వాక్రా మహిళలకు షాప్ లు కేటాయిస్తామన్నారు. అనంతరం స్తంభాల గరువులోని షాదీఖానని పరిశీలించి, అందులో ఉన్న నిర్మాణదారులకు నోటీసులు జారీ చేయాలని, వారు ఇచ్చే వివరణ మేరకు చర్యలు తీసుకోవాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, డిఈఈ హనీఫ్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి సీపీఐ పట్టణకార్యదర్శిగా వల్లెం లక్ష్మీ చెన్నకేశరావు



**సత్తెనపల్లి మేజర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సత్తెనపల్లి పట్టణకార్యదర్శిగా వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పల్నాడు జిల్లా, జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో చెన్నకేశవరావును పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్న ఆయనను పట్టణ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. సీనియర్ జర్నలిస్టుగా, సినీ, నాటక కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న లక్ష్మి చెన్నకేశవరావు ను సత్తెనపల్లి పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లక్ష్మీ చెన్నకేశవరావు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లక్ష్మీ చెన్నకేశవరావు మాట్లాడుతూ సిపిఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శిగా తనను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు. అదేవిధంగా పట్టణంతోపాటు సత్తెనపల్లి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## వి ఏ ఏ లు ప్రకృతి వ్యవసాయంలో భాగస్వామ్యం కావాలి



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం కొత్త గణేష్ పాడు రైతు సేవా కేంద్రంలో మాచవరం మండలం, పిడుగురాళ్ల మండలం మరియు దాచేపల్లి మండలాలకు సంబంధించిన వి ఏ ఏ లకు మొదటి రోజు ట్రైనింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రామమ్మ , వెంకటేశ్వర్లు, హాజరు కావడం జరిగింది. ఎం ఏ ఓ రామమ్మ మాట్లాడుతూ ప్రకృతి మనం చేస్తూ ప్రతి ఒక్క రైతుకు అవగాహన కల్పించి ప్రతి ఒక్క రైతు తో ప్రకృతి వ్యవసాయం చేయించాలని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం మనం తినే ఆహారం విషపూరిత ఆహారం తింటున్నామని, ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నాము. కనీసం మన కుటుంబ అవసరాలకు ప్రకృతి వ్యవసాయం పండించు కొని తినాలని తెలియజేయడం జరిగింది. ఎం ఏ ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ఈ క్రాప్ బుకింగ్ చేయించాలి అని తెలియ జేయడం జరిగింది. ఎన్ ఎఫ్ ఏ అప్పలరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కేడర్ వారిగా ఎవరు ఎవరు ఏమి పనిచేస్తారు వెలుగు సిబ్బందితో అనుసంధానం గురించి వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక 9 సూత్రాల గురించి మోడల్ మేకర్ హసీనా వివరించడం జరిగింది. 1. భూమిని 365 రోజులు పచ్చని పంటలతో కపి ఉంచాలి. దీనివలన భూమికి నిరంతరం కార్బనం చేకూరుతుంది, అంతేకాకుండా భూమిలో సూక్ష్మజీవులు శిలీంద్రాల ఉత్పత్తి పెరుగుతుంది, భూమి సారవంతమవుతుంది. 2. భూమిపై పంటల వైవిధ్యం పెంచాలి (15నుండి 20రకాలు) వ్యవసాయ క్షేత్రంలో పంటల వైవిధ్యం తీసుకురావాలి అంటే రక్షక పంటలు ఆకర్షణ పంటలు జీవవైవిధ్య పంటలు వేయడం ద్వారా ప్రధాన పంటకు చీడపీడల ఉధృతి తగ్గుతుంది 3. పంట వ్యర్థాలను భూమిలో కలపాలి కప్పి ఉంచాలి ఈ విధానం ద్వారా భూమికి సూర్యరశ్మి నుండి రక్షణ లభిస్తుంది భూమికి కొంతమేర కర్బన పదార్థం చేకూరుతుంది. 4.భూమిని దున్నకపోవడం ఈ విధానంలో భూమిలో సూక్ష్మజీవుల వృద్ధి జరుగుతుంది. సూర్య తాపం భూమిలోని సూక్ష్మజీవులపై పడకుండా ఉంటుంది. కర్బన శాతం గాలిలో ఆవిరి కాకుండా ఉంటుంది. 5. రైతు సొంత విత్తనం/దేశీ విత్తనం ఈ విధానంలో రైతు తన సొంత విత్తనాన్ని తానే తయారు చేసుకోవడం వలన రైతుకి ఖర్చు తగ్గుతుంది చీడ పీడల నుండి తట్టుకునే శక్తి పంటకు లభిస్తుంది. 6. పశువుల అనుసంధానం. రైతులకు అతను ఆదాయం లభిస్తుంది. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఉపకరణాలు తయారు చేసుకోవడంలో సహాయపడతాయి. 7. జీవ ఉత్ప్రేరకాల వాడకం ఘనజీవామృతం, ద్రవ జీవామృతం ,బీజామృతం, పంచగవ్య ఉపయోగించాలి. 8. చీడపీడల నివారణ కొరకు సహజ సిద్ధమైన కషాయాలు తయారు చేసుకుని ఉపయోగించాలి. 9. ఎట్టి పరిస్థితుల్లో రసాయన ఎరువులు రసాయన పురుగు మందులు కలుపు మందులు ఉపయోగించకూడదు. ఈ సార్వత్రిక సూత్రాలను ప్రతి రైతు ఆచరించాలని చెప్పడం జరిగింది. దీని వలన పర్యావరణానికి ,భూమికి,నీటికి ఎటువంటి హాని జరగదని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి వి ఏ ఏ లు, ప్రకృతి వ్యవసాయ జిల్లా సిబ్బంది ఎన్ ఎఫ్ ఏ అప్పలరాజు, మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు, సుబ్బారెడ్డి, మోడల్ మేకర్ హసీనా,యూనిట్ ఇంఛార్జిలు , సునీల్, జ్యోతి, రమేష్, ఐ సి ఆర్ పి లు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి చిన్ని పిచ్చియ్య

**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**





కమ్యూనిస్టు ముద్దుబిడ్డగా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడు ముందు ఉంటూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తమ సమస్యలుగా రాజీలేని పోరాటం చేసిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమ నేత అమరజీవి కామ్రేడ్ చిన్నిపిచ్చియ్య అని సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ కొనియాడారు. సోమవారం మంగళగిరి పట్టణంలో ద్వారకా నగర్ లో సిపిఐ సీనియర్ నేత, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అమరజీవి కామ్రేడ్ చిన్ని పిచ్చియ్య 15వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముందుగా ద్వారకా నగర్ లో కామ్రేడ్ చిన్ని పిచ్చియ్య విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పూలమాలలు వేసి అలాగే నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరంలోని దేవస్థానం వద్ద గల చిన్ని పిచ్చయ్య విగ్రహానికి సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, చంద్ర రాజేశ్వరరావు విగ్రహానికి సిపిఐ నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, భగత్ సింగ్ విగ్రహానికి, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్లు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన జంగాల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంగళగిరి నగరంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తాను ఎప్పుడూ ముందుంటూ అందరినీ కలుపుకొని పోరాడిన గొప్ప యోధుడని జంగాల అన్నారు. సమస్యలను తన సమస్యలుగా భావించి సమస్య పరిష్కరించే అంతవరకు వారితో ఉండి అధికారులకు సైతం పోరాడి సమస్య పరిష్కరించే వారిని ఆయన అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సుదీర్ఘ కాలం కొనసాగిన వ్యక్తి అని ఆయన అన్నారు. ఐదు పర్యాయాలు కౌన్సిలర్ గా గెలిచిన మహోన్నత వ్యక్తి అని జంగాల కొనియాడారు. పట్టణంలో అనేకమంది పేద ప్రజలకు రాజీలేని పోరాటం చేసి ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని జంగాల అన్నారు. నాలుగో వార్డులో అనేక సమస్యలను పరిష్కరించడమే కాకుండా తాను ఇద్దరి కుమారులను కమ్యూనిస్టు పార్టీలో నిబద్ధత కలిగిన నాయకులుగా తయారు చేసిన ఘనత చిన్ని పిచ్చయ్యకే దక్కుతుందని జంగాల కొనియాడారు. తను తనువు చాలించేంతవరకు ఎర్ర జెండా ముద్దుబిడ్డగా ఎన్నో పోరాటాలు చేసి తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి చిన్ని పిచ్చయ్య అని జంగాల ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని కొనియాడారు. అలాంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుల అడుగుజాడల్లో ఇప్పుడున్న యువ కమ్యూనిస్టులు నడవాలని జంగాల పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్లు మాట్లాడుతూ పిచ్చయ్య శాఖ సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుండే వారని ఆయన అన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేంతవరకు తను ఎంతగానో శ్రమించేవాడని, శాఖలో ఉన్న సభ్యులను తన కుటుంబ సభ్యులు లాగా భావించి అందరికీ అండగా ఉంటూ ఉండేవాడని ఆయన అన్నారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, చిన్ని పిచ్చయ్య మీద పలు గేయాలను ఆలపించారు. ఈ వర్ధంతి సభలో సిపిఐ నాయకులు మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, ముసునూరి సుహాస్, కృష్ణ, మానికొండ డాంగే, తుడిమెల్ల వెంకటయ్య, గుర్రం కొండ సత్యానాదం, పేరు బోయిన ముక్కంటి, భాష, అహ్మద్ బేగ్, దేవర వెంకటేశ్వరరావు, తాడిబోయిన నరేంద్ర, సుబ్బారావు, తోట శివశంకరరావు, తోట శంకర్రావు, ఎర్ర వెంకాయమ్మ , పాలెం నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండల్లా శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నాగార్జునసాగర్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరివాహక ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్‌ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది.

**8 గేట్లు ఎత్తి నీటి విడుదల..** మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు వరద ప్రభావం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి మట్టాలు 590 అడుగులుగా ఉన్నాయి. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అంతే స్థాయిలో నీరు నిల్వ ఉంది.

# అవసరమైతే సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళతా..

## నిర్మాతలతో భేటీపై మంత్రి దుర్గేశ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** టాలీవుడ్‌లో నెలకొన్న సమస్యలపై పలువురు అగ్ర నిర్మాతలు . ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కావాలని మంత్రిని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందించారు. నిర్మాతలతో సమావేశం అనంతరం మంత్రి మాట్లాడారు. "ప్రస్తుతం టాలీవుడ్‌లో నెలకొన్న పరిణామాల గురించి తెలియజేయడానికి నిర్మాతలు వస్తామన్నారు. ఆ మేరకు కలిశారు. ప్రత్యేక ఎజెండా ఏమీ లేదు. ఆందోళన నేపథ్యంలో సినీ కార్మికులు, నిర్మాతలు ఇరువురూ చెప్పే విషయాలు వింటాం. ఈ అంశంపై ఫెడరేషన్, ఫిల్మ్ ఛాంబర్ సామరస్యంగా మాట్లాడుకోవాలి. అవసరమైతే సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి సంబంధిత అంశాన్ని తీసుకెళ్లి చర్చిస్తాం. ప్రభుత్వ జోక్యం అవసరమైతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకుంటారు. ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తాం. ఏపీలో ఎవరైనా స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు నిర్మించాలని ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తాం" అని పేర్కొన్నారు.

**నిర్మాతల విజ్ఞప్తి..** మంత్రి దుర్గేశ్‌తో సమావేశం అనంతరం నిర్మాతలు మీడియాతో మాట్లాడారు. "ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సూచనలు ఇచ్చాం.



సినీ రంగానికి సంబంధించి ఏపీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరాం. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లను ఆదుకునేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. సినీ రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించాలని కోరాం. థియేటర్ల యజమానులు నష్టపోతున్న దృష్ట్యా ఆదుకోవాలని విన్నవించాం. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని కోరాం. సమస్యల పరిష్కారానికి ఏపీ సీఎం అపాయింట్‌మెంట్ కోరాం. ఇప్పిస్తామని మంత్రి దుర్గేశ్ హామీ ఇచ్చారు. త్వరలోనే ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంను కలుస్తాం" అని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీవీఎస్ఎన్ ప్రసాద్, రవిశంకర్ యలమంచిలి, టీజీ విశ్వప్రసాద్, నాగవంశీ, బన్నీ వాసు, డీవీవీ దానయ్య తదితరులు ఉన్నారు.

# అక్కడక్కడ భారీ వర్షం

## బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావం వల్ల గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్., కృష్ణాజిల్లాలో సోమవారం భారీ వర్షం కురిసింది. మరో నాలుగు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం అవకాశం ఉందని వాతావరణ శాఖ కేంద్రం వెల్లడిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఆరు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బుధవారం (ఆగస్టు 13) నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానికి అనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి భారీ వర్షాలు కురిసే అవకాశం సోమవారం, పల్నాడు గుంటూరు జిల్లాలో కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయంగా మారాయి

ఈ వాయుగుండం బలపడి తీవ్ర అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

ఇదిలాఉంటే, దక్షిణకోస్తాంధ్ర మీదగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ ప్రభావంతో సోమ, మంగళవారాల్లో (ఆగస్టు 11,12) రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద,శిథిలావస్థలో ఉన్న భవనాలు,హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించింది. బుధవారం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ప్రభావంతో బుధ,గురువారాల్లో దక్షిణ కోస్తాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

ఇక, ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం రోజున రాయలసీమలోని పలుచోట్ల, కోస్తాలోని కొన్ని చోట్ల వర్షాలు కురిశాయి. అయితే నేటి నుంచి కోస్తాంధ్రలో



వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. పశ్చిమ వాయువ్య గాలుల ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొన్నారు.

అల్పపీడనం ప్రభావంతో ఆగస్టు 12న కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆగస్టు 13న గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆగస్టు 14న ప్రకాశం, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం తెలిపింది. ఇక, ఈ నెల 13న ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత ఇదే నెల మూడో వారంలో మరో అల్పపీడనం ఉత్తరాంధ్రకు సమీపంలో ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# చేనేత మగ్గానికి ఊపిరిపోశాం

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా చేనేత కార్మికుల కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తారని పేర్కొన్నారు. థ్రిఫ్ట్ ఫండ్ పథకం పునరుద్ధరణతో చేనేత కార్మికుడు నెలకు రూ. 1000 పొదుపు చేస్తే, ప్రభుత్వం మరో రూ. 2 వేలు జమ చేస్తుందని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ మొత్తం కార్మికుడి ఖాతాలో జమవుతుందన్నారు. చేనేత వస్త్రాలపై ఉన్న జీఎస్టీ భారాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. టెక్స్‌టైల్స్ పాలసీ ద్వారా రూ. 10 వేల కోట్ల పెట్టుబడితో 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కంకణం కట్టుకున్నారని తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో చేనేత కుటుంబాలకు నారా లోకేశ్ పెద్ద దిక్కుగా నిలిచారని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో చేనేతలు మాట్లాడుతూ తమ జీవితాలకు ఆర్థిక భద్రత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని, ఆయనకు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కన్నా మాస్టర్, దాసరి రాజా మాస్టర్, కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ, క్లస్టర్ ఇంచార్జ్ బత్తిన శంకర్, డివిజన్ అధ్యక్షులు, ముకుందరావు, జనసేన డివిజన్ అధ్యక్షులు పులిగడ్డ నాగేశ్వరరావు, గుంటి నరసింహారావు, లోకేశ్వరి, యర్రగొపు నాగేశ్వరరావు, బిట్రగుంట మల్లికా, అరివేపల్లి శ్రీను, సముద్రాల గణేష్, గౌడుగు శంకర్, ఆనందపు వెంకటేశ్వరరావు, వెంకట వాసు, పడవల రఘురాం, కోటా సత్యం, సూర్యపల్లి ఈశ్వరరావు, వెంకటేశ్వర్లు, దుర్గారావు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి

ముందుగా పరిష్కరించాలన్నారు. సిఎంఓ నుండి అందిన అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ నిర్వహణకు సంబంధించి అర్జీదారుని పిర్యాదును సరిగా ఎండార్స్ చేయడం లేదని, సంబంధిత శాఖలో సరైన అధికారికి పంపడం లేదని , పై అధికారులు తనిఖీలు నిర్వహించకుండా క్రింది స్థాయి అధికారుల స్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళి సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజలలో సంతృప్తి స్థాయి శాతం తగ్గుతుందని, ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి నిర్ణీత సమయంలో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. ఆగస్టు 15 వ తేది స్వతంత్ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈ నెల 13 , 14 మరియు 15 వ తేదీలలో ప్రభుత్వ కార్యాలయాల పైన జాతీయ జెండాను ఎగుర వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబాసు, హౌసింగ్ పిడి ప్రసాద్, సిపిఒ శేషశ్రీ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, డీడీ పశు సంవర్ధక శాఖ డా.కేవివి. సత్యనారాయణ , గ్రామ / వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ మోహన్ , ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి.పవన్ కుమార్, డిఎఫ్ఓ హిమ శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, డిఎంఅండ్ హెచ్ఓ., డా. విజయలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ ప్రసూన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి. శైలజ, ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీలో మద్యం కుంభకోణంపై అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సిట్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 200 పేజీలతో కూడిన ఛార్జ్‌షీట్‌ను విజయవాడలోని ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు సమర్పించారు. నిందితులు ధనుంజయరెడ్డి (ఏ 31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ 32), గోవిందప్ప బాలాజీ (ఏ 33) ప్రమేయం, నగదు తరలింపు అంశాలను దీనిలో సిట్ పేర్కొన్నట్లు సమాచారం. ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో వీరికి గల సంబంధాలు, నగదును అంతిమ లబ్ధిదారుకు చేర్చిన విధానాన్ని ఛార్జ్‌షీట్‌లో సిట్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం కేసులో గత నెల 19న సిట్ అధికారులు ప్రాథమిక ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. అందులో ఉన్న 9 సంస్థలు, ఏడుగురు వ్యక్తులపై అభియోగాలు మోపింది. ఇప్పుడు దానికి అనుబంధంగా మరో ఛార్జ్‌షీట్‌ను సిట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు 19 సంస్థలు, 29 మంది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. రాజ్ కెసిరెడ్డి (ఏ1), బూనేటి చాణక్య (ఏ-8), పైలా దిలీప్ (ఏ-30), సజ్జల శ్రీధర్‌రెడ్డి (ఏ-6), కె.ధనుంజయరెడ్డి (ఏ-31), పి.కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), గోవిందప్ప బాలాజీ (ఏ-33), సీహెచ్.వెంకటేశ్‌నాయుడు (ఏ-34), చెవిరెడ్డి భాస్కరరెడ్డి (ఏ-38), పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి (ఏ-4), బాలాజీ కుమార్ యాదవ్ (ఏ-35), ఈ.నవీన్ కృష్ణ (ఏ-36) సహా మొత్తం 12 మంది అరెస్టయ్యారు. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. అది పూర్తయ్యాక ఇంకో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను సిట్ అధికారులు దాఖలు చేయనున్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ శిబిరమును ప్రారంభించిన అధికారులు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండల పరిధిలోని రేవేందర్ పాడు ఓర బావి సమీపంలో సోమవారం మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ షేక్.జబీన్, శ్రీ అనిత, మహిళలు హాజరై రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. శృంగారపురం రేవేంద్రపాడు గ్రామాల నుండి 120 మంది మహిళలు ఈ శిక్షణ తీసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకురాలు మంచికల పూడి వైష్ణవి, ఉన్నం ఝాన్సీ రాణి ,నియోజకవర్గ తెలుగు రైతు నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కొప్పుల మధుబాబు ,గూడూరు వెంకటరావు ,కె. జస్వంత్ , వై. అంకమయ్య ,కే. నాగమల్లేశ్వరరావు, శంకర్ ,చిట్టి బొమ్మ రాజశేఖర్, కె. వాసుబాబు ,ట్రైనర్ కన్నెగంటి గంగ భవాని ,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అపరకర్మశాల ప్రారంభం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక గురవయ్య కాలనీలో తెనాలి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అపరకర్మశాలను ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ వజ్రాల శివకుమార్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుంటముక్కల అర్జున్, ప్రధాన కార్యదర్శి శేషుబాబు, కోశాధికారి తమపాల లక్ష్మీప్రసాద్, కర్రి వెంకటేశ్వరరావు, పట్నం మణికుమార్, మామిడిబత్తుల సుబ్రహ్మణ్యం, హరిదాసు గౌరి శంకర్, మిక్కిలి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల పిఏసిఎస్ ఛైర్ పర్సన్‌గా పాటిబండ్ల హరిప్రసాద్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సొసైటీ చైర్పర్సన్ గా పెదపాలెం గ్రామానికి చెందిన పాటిబండ్ల హరిప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు కో-ఆపరేటివ్ జిల్లా రిజిస్టర్ నుంచి సోమవారం ఉత్తర్వులు అందినట్లుగా తెలుస్తుంది. దుగ్గిరాల సొసైటీ చైర్ పర్సన్ గా పాటిబండ్ల హరిప్రసాద్ ,డైరెక్టర్లుగా రేవేంద్రపాడు గ్రామమునకు చెందిన నూతక్కి విజయరావు దుగ్గిరాల గ్రామంనకు చెందిన పఠాన్ జున్ను ఖాన్ నియమితులయ్యారు.



2005 నుంచి హరిప్రసాద్ సొసైటీ చైర్మన్గా పనిచేస్తూ అభివృద్ధి పథంలో నడిపించారు. రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలను అందిస్తూ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించడంలో ముందుంటున్నారు. దుగ్గిరాల సొసైటీ చైర్ పర్సన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. దుగ్గిరాల సొసైటీ చైర్ పర్సన్ గా నియమితులైన హరిప్రసాద్ కు మండల పార్టీ నుంచి పలువురు అభినందనలు తెలిపారు. శ్రీ అనిత, మాజీ జడ్పిటిసి యేళ్ళ జయలక్ష్మి ,మాజీ యార్డు చైర్మన్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ ,పార్టీ నాయకులు గూడూరు వెంకటరావు ,వాసిరెడ్డి శ్రీనివాసరావు, మొవ్వ చంద్రశేఖర రావు ,కొరటాల సురేష్ , మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ , అశోక్ పలువురు పార్టీ అభిమానులు. తదితరులు అభినందనలు తెలిపారు.

# ఉచిత విద్యుత్తు జీవో 69 తో బార్బరుల జీవితాలలో వెలుగులు

**- నాయీబ్రాహ్మణ జేసి రాష్ట్ర అధ్యక్షులు తాడికొండ నరసింహారావు**



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వము నాయీబ్రాహ్మణ క్షవరవృత్తి దారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు మంత్రివర్గ సమావేశంలో జీవో నెంబరు 69ని విడుదల చేయటం ద్వారా బార్బర్ షాపుల వారి జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన్ కార్యాలయంలో నేడు జరిగిన సమావేశంలో తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో బార్బర్లకు ఉచిత విద్యుత్తు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నామమాత్రంగా మమా అనిపించి బార్బర్లను నిరాశకు గురి చేశారని ఆవేదన చెందారు. ఎన్ని పార్టీలు వచ్చినా అనేకమంది ముఖ్యమంత్రులు మారిన గత 25 సంవత్సరాలుగా పేరుకుపోయిన బార్బర్లకి ఉచిత విద్యుత్తు డిమాండ్ డిమాండ్ గానే మిగిలిపోయిందని నేడు చంద్రబాబు పాలనలో బార్బర్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వటం వలన బార్బరుల జీవితాల్లో ఆనందాన్ని చవిచూస్తున్నామని అన్నారు. నాయీబ్రాహ్మణ క్షవర వృత్తిని నమ్ముకొని ఆదాయం లేని రోజుల్లో ఇంటింటికి తిరిగి క్షుర సేవలు అందిస్తే నేడు కార్పొరేట్ శక్తులు ఇతర కులస్తులు నల్లధనంతో సెలూన్లు ప్రారంభించి నాయీబ్రాహ్మణుల పొట్టలు కొడుతున్నందున ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు క్షుర వృత్తిపై పేటెంట్ కల్పించాలని నరసింహారావు ప్రభుత్వాన్ని కోరారు. జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి నరేష్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్తు నాయీబ్రాహ్మణ కుల సర్టిఫికెట్ ఉన్నవారికే వర్తింప చేయాలని 200 యూనిట్స్ మినహాయించి అదనంగా వాడిన యూనిట్స్ కి విద్యుత్ ఛార్జీలు విధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు కొండూరు అంకమ్మరావు, కోశాధికారి కె. శ్రీను, గుంటూరు అర్బన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి తిరువల్లూరు హరినాథ్ బాబు,సౌందర్య శాలల సంక్షేమ విభాగం అర్బన్ అధ్యక్షులు గంగాధరపు భాస్కర్, ఆర్గనైజర్ నాగులవంచ రవీంద్ర బాజీ, వై. లక్ష్మీనారాయణ తదితరులుపాల్గొన్నారు.

# నగర ప్రజల సమస్యల పరిష్కరించడమే అంతిమ లక్ష్యం

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందించే అర్జీలను నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 28 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర



వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా ఆర్జీలను ర్యాండమ్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్-ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. అలా వెళ్లిన విభాగ సూపరిండెంట్, సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 32 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 13, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 2, ఉపా సెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంఓహెచ్(ఇంచార్జి) రామారావు, బాలాజీ బాష పాల్గొన్నారు.

# డిజిటల్ పంటల సర్వే - ఈ పంటలో నాణ్యమైన సమాచారం నమోదు చేయాలి

**- వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు వెల్లడి**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** భూకమతాలను పంట సాగు ఉన్నా లేకపోయినా తప్పనిసరిగా సర్వేలో నమోదు చేయాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు చెప్పారు. డౌన్ లోడ్ చేసుకున్న వెబ్లాండ్ డేటాను పాలనా పరంగా ,సాంకేతికంగా పెండింగ్ లో ఉన్న గ్రామ స్థాయి రైతు సేవా కేంద్ర సిబ్బందికి త్వరగా కేటాయించి అనుసంధానించాలాన్నారుఅన్ని రకాల సాగుపంటలకు నీటి నిర్వహణ పద్ధతి మరియు నీటి సరఫరా పద్ధతులను నమోదు చేయాలి ఈ -కేవైసి ద్వారా వేలి ముద్రలు ప్రస్తుతం తప్పనిసరి కాదన్నారు. సోమవారం రాష్ట్రములోని అన్ని జిల్లాల లోని గ్రామ స్థాయి రైతు సేవా కేంద్రాల సహాయకుల వరకు ఉన్న వ్యవసాయ అధికారులు,ఉద్యాన అధికారులు ,పట్టు శాఖ అధికారులతో ఈ పంట వ్యవసాయ డిజిటల్ అప్లికేషన్. పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . తిరుత ఆయన మాట్లాడుతూ రాష్ట్రములోని వెబ్లాండ్ లో ఉన్న భూ కమతాల మొత్తం దేవాలయ భూముల వివరాలు) కాకుండా మిగిలిన సమాచారం అంతా డౌన్ లోడ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు. డిజిటల్ పంటల సర్వే ఈ పంటలో నమోదు అయ్యే పంటల సాగు సమాచారం ,నీటి నిర్వహణ ,భూ కమతాల సాగు పరిస్థితి స్థాయి తదితర విషయాలు అత్యంత కీలకం అని తెలిపారు. రైతుకు ప్రత్యక్షముగా ,పరోక్షంగా పలువిధాల మేలు చేసే రాష్ట్ర ,కేంద్ర వ్యవసాయ ప్రభుత్వ పథకాలకు లిఈ పంట డేటా సమాచారం అతి ముఖ్యమైన అంశము కాబట్టి క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత అప్రమత్తతో నాణ్యమైన రైతుల సమాచార డేటాను సేకరించి ప్రభుత్వానికి అందించాలని తెలిపారు . బహువార్షిక ఉద్యాన పంటలను తప్పని సరి చేయాలన్నారు ఈ సంవత్సరము నమోదు చెయ్యాలని . సూచించారు ఉద్యాన పంటలలో అంతర పంటలను నమోదు చేసినప్పుడు భూ విస్తీర్ణం తిరిగి నమోదు అవ్వకుండా జాగ్రత్త వహించాలని కోరారు . గట్ల మీద,చేనులో ఉన్న పండ్ల మొక్కలను కూడా నమోదు చెయ్యాలని తెలిపారు లి ఉద్యాన పంటల నమోదు విషయములో ఆ పంటల రకాలను కూడా నమోదు చేయాలని డైరెక్టర్ ఉద్యాన శాఖ శ్రీనివాసులు తెలిపారు . చిత్తూరు జిల్లాలో మామిడి తోతాపురి రకము విక్రయం లో సరైన సమాచారం లేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు . డిల్లీ రావు మాట్లాడుతూ అన్ని రకాల సాగుపంటలకు ఇప్పటివరకు 165,843 రైతులతో 4,41,627 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంట నమోదు చేయడం జరిగింది అని, వీటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పంట సాగు వివరాల నమోదులో దిగువున ఉన్న జిల్లాలను ,డివిజన్లను ,మండలాలను ,రైతు సేవా కేంద్రం స్థాయి వరకు సమీక్ష జరిపారు . వివిధ డిజిటల్ అప్లికేషన్ల పై సూక్ష్మ స్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పురుగుల నిఘాయాప్ ను ప్రస్తావిస్తూ జిల్లాలలోని అన్ని తరగతుల వ్యవసాయ అధికారులు వారం లో ఒకరోజు తప్పని సరిగా పురుగుల/తెగుళ్ల ఉదృతి ఎక్కువ వున్న ప్రాంతాలలో పర్య టించి ,వాటి పూర్తి వివరాలను సంబంధిత యాప్ లో నమోదు చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు వ్యవసాయ సంచాలకులు విజయ లక్ష్మి,ఉద్యాన అదనపు సంచాలకులు వెంకటేశ్వర రావు,హరనాథ్ రెడ్డి ,సూపరిండెంట్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం, నిక్ అధికారిని శ్రీమతి స్వాతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు .





## నామ మాత్రంగా అధికారులు హాజరు



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా ప్రతి సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు నామమాత్రంగా హాజరువుతున్నారు. అన్ని శాఖల అధికారులు ఒక చోట ఉన్న సమయంలో అందరూ సమన్వయ పరుచుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి వీలుగా ఉంటుందని ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి అధికారులు నామమాత్రంగా హాజరువుతూ ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఐసీడిఎస్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక, డ్వాక్రా, హౌసింగ్, ఆర్ డబ్ల్యూఎస్, శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారని మిగిలిన వారి గైజర్హాజరు పై జిల్లా ఉన్నతధికారులకు తెలియజేయనున్నట్లు తహసీల్దార్ హేనప్రియ తెలిపారు.


## నేడు గుంటూరు రానున్న గవర్నర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

స్థానిక గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మంగళవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగే ఏ.పి క్లైమేట్ యాక్షన్ క్యాంపెన్ అండ్ అమరావతి ప్లాస్టిక్ ఫ్రీ సిటి క్యాంపెన్ ప్రారంభోత్సవంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ గారు పాల్గొననున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర , నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు లతో కలసి పరిశీలించారు. గౌరవ రాష్ట్ర గవర్నర్ గారి కార్యక్రమానికి సంబంధించి శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వేదిక పై ఏర్పాట్లు , సీటింగ్ ఏర్పాట్లు , పీఏ సిస్టమ్ తనిఖీ ఏర్పాట్లపై అధికారులు , రెడ్ క్రాస్ సొసైటి ప్రతినిధులతో చర్చించి సూచనలు అందించారు. పరిశీలనా కార్యక్రమంలో ఆర్డిఓ కే. శ్రీనివాస రావు , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై బి రామారావు, కోశాధికారి రామచంద్ర రాజు, తూర్పు మండల తహసిల్దార్ సుభాని తదితర అధికారులు పాల్గొన్నారు.

## కమల కుమార్ బ్యాడ్మింటన్ కు అండర్ 14 లో స్థానం



**వినుకొండ మేజర్ న్యూస్ :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నేషనల్ కోచింగ్ సెంటర్, యానంలో, నిర్వహించిన సెలక్షన్స్ లో వినుకొండ గుడ్ షెఫర్డ్ స్కూల్లో 8వ తరగతి చదువుతూ, గోపు బాలిరెడ్డి ఇండోర్ స్టేడియం లో బ్యాడ్మింటన్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థి కోట కమల్ కుమార్ అండర్ 14 కేటగిరీలో ఎంపిక అయ్యాడు. సెలెక్ట్ అయిన విద్యార్థి కి విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గోపు ఇన్నారెడ్డి జిబిఆర్ స్టేడియంలో సన్మానించి అభినందించారు. కమల్ కోచింగ్ నిమితం నేడు యానాం వెళు న్నాడని,ఇక అక్కడే ఐదు సంవత్సరాలు ఉచితంగా విద్యతోపాటు,బ్యాడ్మింటన్ ఉచిత కోచింగ్ ఇస్తూ నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడేందుకు శిక్షణ ఇస్తారని డైరెక్టర్ డాక్టర్ గోపు ఇన్నారెడ్డి వెల్లడించారు. స్టేడియం నిర్మాణ దశ నుండి తమ వద్ద కోచింగ్ తీసుకుంటూ జాతీయ స్థాయికి విద్యార్థి ఎంపికవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు, మరింత మందిని ఇదే స్థాయిలో తీర్చిదిద్దనున్నమన్నారు.

# నేతన్నలను కార్పొరేట్ వ్యాపారస్తులుగా తయారు చేయడమే మంత్రి నారా లోకేష్ ధ్యేయం

**-చేనేతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా మంగళగిరిలో భారీ ర్యాలీ**

**-ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న చేనేత వృత్తి దారులు, కళాకారులు, చేనేత కుటుంబ సభ్యులు**





**మంగళగిరి,మేజర్ న్యూస్ :** నేతన్నలను కార్పొరేట్ వ్యాపారస్తులుగా తయారు చేయడమే మంత్రి నారా లోకేష్ ధ్యేయమని చేనేత నాయకులు పేర్కొన్నారు. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ చేనేతల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ధన్యవాదాలు తెలుపుతూ మంగళగిరి పట్టణంలో చేనేత వృత్తి దారులు, కళాకారులు, చేనేత కుటుంబ సభ్యులు, మహిళలు సోమవారం ఉదయం 100 అడుగుల చీరతో భారీ ర్యాలీ నిర్వహించారు. పాతమంగళగిరి శ్రీ భద్రావతి సమేత శ్రీభావనారుషి స్వామివార్ల దేవస్థానం వద్ద నుంచి హుస్సేన్ కట్ట, మిద్దె సెంటర్, మెయిన్ బజార్ మీదుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో నేతన్నలకు ఇచ్చిన హామీలను ఏడాదిలోనే అమలు చేసి నేతన్నల నేస్తంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. యువనేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో చేనేత కుటుంబాల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, అందుకే వారికి నిత్య ఆదరణగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ. 5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ కేటాయింపు చేనేత రంగానికి ఊతమిస్తాయన్నారు. రాష్ట్రంలో మగ్గాల మీద 50 వేల నేతన్నలు, మర మగ్గాలపై 11,500ల మంది ఆధారపడి జీవిస్తున్నా వారికి ఈ పథకం ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికి టాటా తనేరియా, ఆదిత్య బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తోనూ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా 92,724 మంది నేతన్నలకు నెలకు రూ. 4 వేలకు పెన్షన్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పింఛన్ల రూపంలోనే రూ. 370.89 కోట్లు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. చేనేతలకు త్రిఫ్ట్ పథకం కింద 2024-25లో రూ. 5 కోట్లు, 2025-26లో మరో రూ. 5 కోట్లు కేటాయించామన్నారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నామని చెప్పారు. నేటి తరానికి అనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో ఐదు జిల్లాల్లో నేతన్నలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. తెలుగు వారి చేనేత వస్త్రాలను ప్రొత్సహించేందుకు దేశవిదేశాల్లో విక్రయాలకు పెంచేందుకు ప్రముఖ నగరాల్లో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముడి పదార్థాల సరఫరా పథకం నూలుపై 15 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తుంది. వ్యవసాయం తరువాత అత్యధికంగా ప్రజలు ఆధారపడ్డ చేనేత రంగం జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయడంతో నేతన్నల ప్రతిభ మసక బారిందన్నారు. 2014-19వరకు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన చేనేత పథకాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు, రాయితీలను ఎత్తివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సైతం పక్కదారి పట్టించిందన్నారు.

ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు సైతం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. 2019-24 మధ్య కాలంలో చేనేతలు అనేక రకాల ఇబ్బందులకు గురై అన్ని విధాలా నష్టపోయారన్నారు. నాడు నేతన్నలకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా



లోకేష్ అండగా నిలిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేతలను కార్పొరేట్ వ్యాపారస్తులుగా తయారు చేయడమే మంత్రి నారా లోకేష్ ధ్యేయం అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్థికంగా, సామాజికంగా నేతన్నలకు అభివృద్ధి చేస్తామని భరోసా కల్పించారన్నారు. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రూ. 10 వేల కోట్లతో నూతన టెక్స్టైల్స్ పాలసీని రూపొందించారన్నారు. ఆప్కో నేతృత్వంలో ఈ కామర్స్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డెలివరీ చేసే విధంగా నూతన విధానానికి నాంది పలికినట్లు చెప్పారు. జాతీయ హ్యాండ్ లూమ్ అభివృద్ధి ప్రోగ్రాం కింద 2024-25లో 10 క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. వీవర్స్ ముద్రా స్కీమ్ ద్వారా చేనేతలకు రుణాలు అందజేయడంతో పాటు గత ప్రభుత్వం నిలిపివేసిన త్రిఫ్ట్ నిధులను మళ్లీ అమలులోకి తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం 5,386 నేతన్నలకు రూ. 5 కోట్లను విడుదల చేసిందన్నారు. అంతేకాదు, చేనేత కుటుంబాలకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేష్‌కు ఇచ్చిన మేజార్టీని దృష్టిలో పెట్టుకొని మంగళగిరి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వ్యాఖ్యనించారు.

టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ నేతన్నల జీవితాలు నూలులోనే నలిగిపోకుండా, మగ్గంలోనే మగ్గిపోకుండా వారి అర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రారంభించిన పథకాలు చేనేత కుటుంబాల్లో ఆనందం నింపాయన్నారు. జాతీయ దినోత్సం రోజున మంత్రి నారా లోకేష్ చేనేతల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లగా వాటిని పరిగణలోకి తీసుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత కళాకారులకు కూటమి ప్రభుత్వం తరుపున కొన్ని సంక్షేమ పథకాలకు వాగ్ధానాలు చేయడంతో పాటు అమలు చేయడానికి కూడా నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేనేతలకు అమలు చేయని సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దేశంలో చేనేత పరిశ్రమ కోసం నిరంతరం పోరాడిన రాజ్యసభ మాజీ సభ్యుడు, చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, టిడ్కో గృహసముదాయాల వద్ద నిర్మించే అతి పెద్ద పార్కుకు ప్రగడ కోటయ్య పేరు పెట్టాలని నిర్ణయించామనడం అలాగే ప్రగడ కోటయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటన చేయటం రాష్ట్రంలోని చేనేత వర్గాలకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ. 10 వేలు విలువ చేసే నూలును కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. ఈ పథకం అమలు కోసం కూటమి ప్రభుత్వం ఏటా రూ. 125 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. దీనితో పాటు చేనేత విక్రయాలు పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా వీవర్స్ శాలలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతన్నలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలపై సీఎం చంద్రబాబు నాయుడు వారాల జల్లు కురిపించడం పట్ల చేనేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతలకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ. 15,000 వంకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ. 30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చేనేతల బతుకుల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని అన్నారు. చేనేతలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేష్ చొరవతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్ పథకం, చేనేత వస్త్రాలపై అయిదు శాతం మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు చేనేతల ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయన్నారు. నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు వారి కుటుంబాలు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత వృత్తి దారులు, కళాకారులు, చేనేత కుటుంబ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు అర్జీలు : తహసిల్దార్



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఈ సోమవారం రోజున మూడు అర్జీలు అందాయని తాసిల్దార్ బి. కిరణ్ కుమార్ అన్నారు. ఆయన తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం రోజున ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రైతులకు ఉన్న భూమి వివాదాలు, పట్టాదార్ పాస్ బుక్ సమస్యలు, ఆన్లైన్ అడంగల్ సమస్యలు, రేషన్ కార్డుకు సంబంధించిన సమస్యలు, ఇలాంటివి ప్రజలకు ఏ సమస్య ఉన్న మీ సమస్యను అర్జీ రూపంలో ఇస్తే వీలైనంత త్వరగా ఆ సమస్యకు పరిష్కారం చూపుతామని అన్నారు. కావున మాచర్ల మండలం ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# రాజధాని నిర్మాణానికి వృద్ధురాలు రూ.2.00,116 విరాళం అందజేత




**గుంటూరు, మేజర్ న్యూస్ :**

నరసరావుపేటకు చెందిన కాసా నాగేంద్రమ్మ అనే వృద్ధురాలు రాజధాని నిర్మాణానికి రేపు సోమవారం విరాళం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని సచివాలయంలో కలిసి రూ. 2,00,116 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, పలువురు తెదేపా నేతలు ఉన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలకు ఆగస్టు 13న రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన నిరసన దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము సోమవారం శివయ్య భవనంలో ని రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం నాయకులు బాలస్వామి అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము పాల్గొని ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన సంయుక్త రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా పల్నాడు జిల్లాలోని అన్ని మండలాల్లో ట్రంపు మోడీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ట్రంపు మోడీల దిష్టిబొమ్మలు దగ్నం చేయాలని పిలుపునివ్వడం జరిగింది మన పల్నాడు జిల్లాలో అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెంటనే ట్రంపు మన దేశం పైన విధించిన 50% సుంకాలను వెనక్కి తీసుకోవాలని మోడీ వెంటనే డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని రైతులకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దుచేయాలని రాము ఈ సందర్భంగా రైతులకు పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో రైతు నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి పిన్ని బోయిన వెంకటేశ్వర్లు బాలస్వామి వెంకటరత్నం రామయ్య. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు





# రాష్ట్రస్థాయిలో ఐడిపిఎస్ విద్యార్థులు ఘనవిజయం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

నరసరావుపేటలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ర్యాంకింగ్ ఓ పెన్ గర్ల్స్ చెస్ టోర్నమెంట్ 2025లో రెండవ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు ఈ టోర్నమెంట్ ఆగస్టు 10 2025న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అమరావతిలో జరిగింది రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రతిభావంతమైన ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొన్నప్పటికీ ఐడిపిఎస్ చిన్నారులు అద్భుతమైన ఏకాగ్రత వ్యూహం మరియు పట్టుదలతో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ విజయంపై పాఠశాల ఛైర్మన్ డా. నాగోతు ప్రకాష్ రావు మాట్లాడుతూ మా విద్యార్థులు చూపిన కృషి క్రమశిక్షణ మరియు నిబద్ధత భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించేందుకు ప్రేరణగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ నాగోతు సబితా ప్రిన్సిపల్ రేఖా ఫూలేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీని నిరూపించుకున్న యువకుడు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



తనకు రోడ్డుపై దొరికిన పర్సును బాధితురాలికి అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు ఓ యువకుడు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గుంటూరు నగరానికి చెందిన కటికం భారతి సోమవారం మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ కు వచ్చి మంగళగిరి కొత్త బస్టాండ్ దగ్గర తన పర్సును పోగొట్టుకుంది. దీంతో చేసేది లేక పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. కొద్దిసేపటి అనంతరం ఆమె పర్సు దొరికినటువంటి ఓ యువకుడు నిజాయితీగా ఆ యొక్క పర్సు తీసుకుని వచ్చి మంగళగిరి పట్టణ సీఐ వీరాస్వామిని కలిసి జరిగిన వాస్తవాలు తెలియపర్చాడు. పర్సులో ఫిర్యాది కటికం భారతి చెప్పిన విధంగా బంగారు చెవి జోడు జత, రూ. 4,100 నగదు, రెండు ఏటీఎం కార్డులు ఉన్నాయి. బాధితురాలు తన పర్సు పరిశీలించుకుని ఎంతో సంతోషించి సదరు యువకుడికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ సీఐ కె వీరాస్వామి సదరు యువకుడిని అభినందించారు.

# కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రైవేటుకు కేటాయించవద్దు

**– బీఎస్ఎన్ఎల్ మహిళా ఉద్యోగిని నిరసన**
**– ఉదయం నుండి అర్ధరాత్రి వరకు కొనసాగుతున్న నిరసన**

**తెనాలి, మేజర్ న్యూస్ :**



బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రైవేటు సంస్థలకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ టెలికాం రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మావతి నిరసన చేపట్టారు. తెనాలిలోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట ఆమె రోడ్డుపై బైఠాయించారు. తెనాలి బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ టెండర్ ద్వారా ప్రైవేటు సంస్థలకు కేటాయించారు. దీన్ని నిరసిస్తూ ఆమె నిరసనకు దిగారు. తోటి ఉద్యోగులు, అధికారులు నచ్చచెప్పినప్పటికీ ఆమె నిరసన విరమించలేదు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆమె నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. ఆహారం తీసుకోకుండా నిరసన కొనసాగించడం సరికాదని తోటి ఉద్యోగులు వారిస్తున్నా ఆమె ఆందోళన విరమించేందుకు సమ్మతించడం లేదు. ఖాతాదారులకు నష్టం వాటిల్లే చర్యలను సరికాదని ఆమె ఆవేదన చెందుతున్నారు. రాత్రి 10 గంటల వరకు ఆమె దీక్ష కొనసాగిస్తూనే ఉన్నారు. ఉన్నతాధికారులు హామీ ఇచ్చే వరకు దీక్ష విరమించనని ఆమె స్పష్టం చేస్తున్నారు.

# విద్యార్థినిలు మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలి




**వట్టిచెరుకూరు, మేజర్ న్యూస్:**

మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థినులు తమలో మానసిక ధైర్యాన్ని పెంపొందించుకొని సామాజిక మాధ్యమాలలో జరుగుతున్న అరాచకాలని తెలివిగా ఎదుర్కొంటూ తమ తమ విద్యలో గొప్పగా రాణించాలని ప్రముఖ సైక్రాయట్రిస్టు డాక్టర్ శ్రీ రమ్య అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో తొలి సంవత్సరంలోకి ప్రవేశం పొందిన బీటెక్ విద్యార్థినిలకు ఇండక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రీరమ్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు, విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని ఎలాగా పరిష్కరించుకోవాలి అనే విషయాల గురించి విద్యార్థినిలకు వివరించారు. రీచ్ హైట్స్ సీఈఓ శ్రీ డి రాజేష్ కుమార్ మాట్లాడుతూ సమయం చాలా విలువైనదని ఈ వృత్తి విద్యా కోర్సులలో విద్యార్థినులు తరగతి అంశాలతో పాటుగా అడ్వాన్స్డ్ టెక్నాలజీలలో కాలానుగుణంగా మారిన అంశాలలో అప్డేట్ అవ్వాలని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా ఉద్యోగాలలో స్థానం సంపాదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిషోర్ బాబు, డైరెక్టర్ డా కె. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జెట్టి అప్పారావు, మరియు ఎస్ ఎండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీకృష్ణ చైతన్య, అధ్యాపకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికంగా చదవడం, రాయడం నేర్పించండి

**– జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం ప్రతి విద్యార్థికి రాయడం చదవడం ప్రాథమిక గణితం నేర్పించాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబూ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని జాషువా సమావేశ మందిరంలో వికసిత్ భారత్ కోసం మానవ వనరుల అభివృద్ధి పాఠశాల విద్య భవిష్యత్తుకు పునాది కార్యక్రమంపై జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేయాలనే ఆలోచనతో విద్యార్థులకు ప్రాథమిక అంశాలను నేర్పించడం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. నాణ్యమైన విద్య, విలువలతో కూడిన విద్య నేర్పిస్తూ సామాజిక మీడియా ప్రభావం విద్యార్థుల మీద పడకుండా చూడాలన్నారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. వర్క్‌షాపులో విద్యార్థులను రేపటి మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సలహాలను ఉపాధ్యాయులు, ఎంఈవోలు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులనుంచి స్వీకరించారు ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు, డీఈవో చంద్రకళ, డిఎంహెచ్వో రవి, డిప్యూటీ డీఈవోలు సుబానీ, యేసుబాబు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రేష్ట విద్యార్థులకు శాపంగా మారిన జీఓ నెంబర్ 20, 33

### కుంటి సాకులతో ప్రతిభావంతులను తొక్కేస్తున్న తెలుగు రాష్ట్రాలు

### అరుంధతి ఫౌండేషన్ గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాటిబండ్ల సుధాకరరావు





**గుంటూరు మేజర్ న్యూస్:** ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిని గమనించిన కేంద్రం ఈ సామాజిక వర్గాల్లోని విద్యార్థుల ప్రతిభలను వెలికి తీయాలనే ఉద్దేశంతో 2022లో ఎన్ టి ఏ శ్రేష్ట పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, నేడుకేంద్ర ప్రభుత్వ ఆశయాలను నిర్వీర్యం అవుతున్నాయని అరుంధతి ఫౌండేషన్ గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాటిబండ్ల సుధాకరరావు ఆవేదన వ్యక్తం చేసారు. గుంటూరు జిల్లాలో జరుగు ప్రజా పరిష్కార వేదికకు అరుంధతి ఫౌండేషన్ గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాటిబండ్ల సుధాకరరావు సోమవారం నాడు జిల్లా పాలనాధికారికి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ఎనిమిదో తరగతి పూర్తి చేసుకుని 9,10,11,12 తరగతులు పూర్తి చేసుకునేందుకు ప్రతి ఏటా ప్రవేశ పరీక్షలను కేంద్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రవేశ పరీక్ష నిర్వహణలో ఉత్తమ ర్యాంకు సాధించిన వారిని మాత్రమే ఎంపిక చేసుకొని అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన పాఠశాలల్లో వీరికి ప్రవేశం కల్పిస్తుందన్నారు. ప్రవేశం పొందిన వారి ఫీజులు మొత్తం నాలుగు సంవత్సరాలు వరకు కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో నాలుగు సంవత్సరాలు పూర్తి కాబడిన విద్యార్థులు మరింత ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ఐఐటి, త్రిబుల్ ఐటీ, డిగ్రీ, పీజీ సెట్ , నీటిలలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ ఫలితం శూన్యంగానే మారిందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ అంశం మీద కేంద్ర ప్రభుత్వం ద్రుష్టి సారించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని, ఉన్నత విద్యను అభ్యసించెందుకు అవకాశం కల్పించాలని అరుంధతి ఫౌండేషన్ గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాటిబండ్లసుధాకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదదళిత జాతి బిడ్డలను సామాజికంగా విద్యావంతులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో కేంద్రం అడుగులు వేస్తుంటే ఆ అడుగులకు, వారి ఆశయాలకు అడ్డుకట్టలు వేసేలా రెండు తెలుగు రాష్ట్రాలు జీఓ నెంబర్ 20, 33ను ,తీసుకురావడంతో శ్రేష్ట విద్యార్థులకు ఈ జీవోలు శాపాలు గా మారాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఏపీ తెలంగాణలోని ఉన్న కాలేజీలు కుంటి సాకులతో ఈ జీవోలను చూపిస్తూ విద్యార్థులను నాన్ లోకల్ గా పరిగణించి కాలేజీ విద్యలోకి ప్రవేశం కల్పించకుండా ఎస్సీ బిడ్డలను, ప్రతిభావంతులైన దళిత విద్యార్థులను తొక్కేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలను నిర్వీర్యంచేస్తున్నారని ఆయన ధ్వజమేత్తారు. ఈ సమస్యను పరిష్కరించాలని, ఆంధ్ర ,తెలంగాణలోని ,అన్ని జిల్లాల్లో గల జిల్లా పరిపాలనాధికారులకు అరుంధతి ఫౌండేషన్ తరపున వినతి పత్రాలు అందించాలని అరుంధతి ఫౌండేషన్ అధ్యక్షుడు మాదాసి ప్రసాద్ తెలిపారన్నారు. ఆయన ఆదేశాల మేరకు వినతి పత్రాలను అందించే కార్యక్రమం లో భాగంగా గుంటూరు జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ సమస్య పరిష్కరించాలని వినతి పత్రాన్ని ఇచ్చామని తెలిపారు.

## దాచేపల్లి ఘటనపై ప్రభుత్వం సీరియస్

### హాస్టల్ అధికారిపై వేటు

**ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి ప్రభుత్వ బాలుర కళాశాల హాస్టల్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిపై సెకెండియర్ విద్యార్థులు దాడి చేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వసతిగృహ సంక్షేమ అధికారిని విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వాచ్‌మన్ సంజేశ్వరరావుపై వేటు వేస్తూ ఉత్తర్వులిచ్చారు. దాడి చేసిన విద్యార్థులను హాస్టల్ నుంచి పంపించి వేయాలని ఆదేశించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాను ప్రేమించిన యువతిని ప్రేమిస్తున్నాడని ఒకరిని, తమకు నచ్చినట్లు హెయిర్ కటింగ్ చేయించుకోవాలని మరొకరిని (దివ్యాంగుడిని) కళాశాల పూర్వ విద్యార్థి, అతని స్నేహితులు నలుగురు కలిసి విచక్షణారహితంగా చితక బాదారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. దాచేపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు దాచేపల్లి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరిలో ఒకరు కళాశాలలో చదివే యువతిని ప్రేమిస్తున్నాడనే విషయం పూర్వ విద్యార్థి నరేంద్రకు తెలిసింది. తాను కూడా ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నానని వసతిగృహంలో ఉంటూ చదువుకుంటున్న తన స్నేహితులకు చెప్పాడు. ఈనెల 7న రాత్రి ఆ విద్యార్థిని బీసీ వసతిగృహానికి పిలిపించి విచక్షణారహితంగా దాడి చేశారు. నొప్పులు తగ్గడానికి మాత్రలు, శీతల పానీయం ఇచ్చి ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి పంపించేశారు. అదే రోజు ఉదయం ఓ దివ్యాంగ విద్యార్థిని తనకు నచ్చినట్లు హెయిర్ కటింగ్ చేయించుకోవాలని సహచరులతో కలిసి నరేంద్ర కొట్టాడు. విద్యార్థిని వసతిగృహానికి పిలిచి కొట్టిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో విషయం బాధిత యువకుడి తల్లిదండ్రులకు చేరింది. వారు ఆరా తీసి.. శనివారం దాచేపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# కలిసొచ్చే కాలానికి నడిచోచ్చే పిల్లలు పోస్టర్ ఆవిష్కరణ




**గుంటూరు, మేజర్ న్యూస్:** ఆరు సంవత్సరాల పైబడి 18 సంవత్సరాల లోపు పిల్లలను 2 సంవత్సరాలు పెంచి , తదుపరి శాశ్వతంగా దత్తత పొందే అవకాశం పోస్టర్ అడాప్షన్ ద్వారా కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మిషన్ వాత్సల్య %-% జిల్లా బాలల పరిరక్షణ విభాగం , జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ రూపొందించిన " కలిసొచ్చే కాలానికి - నడిచొచ్చే పిల్లలు " పోస్టర్ అడాప్షన్ ప్రచార పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ దత్తత తీసుకోవాలనే తల్లితండ్రులకు ఆలస్యం అవుతున్నందున తాతాలిక పోస్టర్ అడాప్షన్ పరిచయం చేయబడిందన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆరు నెలల నుండి సంవత్సరం వరకు దత్తత తీసుకునే పిల్లలకు తల్లితండ్రుల ప్రేమ , కుటుంబ వాతావరణం కల్పించడం, వారిలో సమాజం పట్ల పాజిటివ్ దృక్పథం పెంపొందించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఐసీడీఎస్ పీడీ ప్రసూన మాట్లాడుతూ ఈ దత్తత కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏడుగురితో కమిటీ ఏర్పాటు చేయబడిందన్నారు. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాలకు www.cara.wcd.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి,ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు , జెడ్పీ సిఇఓ జ్యోతిబాసు, హౌసింగ్ పిడి ప్రసాద్, సిపిఓ శేషశ్రీ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, డీడీ పశు సంవర్ధక శాఖ డా.కేవివి. సత్యనారాయణ , గ్రామ / వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ మోహన్ , ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి.పవన్ కుమార్, డిఎఫ్ఓ హిమ శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, డిఎంఅండ్ హెచ్ఓ., డా. విజయలక్ష్మి, , రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి. శైలజ , ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు వేళ ఇన్చార్జి మంత్రులకు ప్రభుత్వ ఆదేశాలు

### ఆటోవాలాకు షాక్ తప్పదా

### ఈ బస్సుల్లోనే వీరందరికీ ఛాన్స్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఏపీలో కూటమి సర్కార్ సూపర్ సిక్స్ హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని పంద్రాగస్టు కానుకగా ప్రారంభించబోతోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉచిత బస్సు పథకం అమలుకు మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది. అదే సమయంలో ఈ పథకాన్ని ప్రారంభించే విషయంలో మంత్రులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 15న ఈ పథకం ప్రారంభంతో పాటు జెండా ఆవిష్కరణ కూడా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది.

**ఈ బస్సుల్లో, వీరందరికీ ఛాన్స్..!..** రాష్ట్రంలో ప్రతీ ఏటా ఇన్ ఛార్జ్ మంత్రులు తమకు బాధ్యతలు అప్పగించిన జిల్లాల్లో ఆగస్టు 15న జెండా ఆవిష్కరణ చేసేవారు. ఏ జిల్లాకు కేటాయించిన ఇన్ ఛార్జ్ మంత్రి ఆ జిల్లాలోనే ఇలా పతాకావిష్కరణలు చేసేవారు. కానీ ఈసారి మాత్రం ఉచిత బస్సు అమలు పథకం ప్రారంభం కూడా ఆదే రోజు ఉండటంతో ప్రభుత్వం వీరి బాధ్యతల్లో మార్పులు చేర్పులు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

ప్రస్తుతం జిల్లాలకు ఇన్ చార్జ్ మంత్రులుగా ఉన్న వారు ఈసారికి మాత్రం తమ సొంత జిల్లాల్లోనే ఆగస్టు 15న పతాకావిష్కరణ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అలాగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పూర్తయిన తర్వాత అదే జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ఉద్దేశించిన స్త్రీ శక్తి పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో ఈసారి మంత్రులు పంద్రాగస్టును తమ సొంత జిల్లాలకే పరిమితం కాబోతున్నారు.

**ఏపీలో నాలుగు రోజుల్లో ఉచిత బస్సు.. ఆటో డ్రైవర్లకు షాక్ తప్పదా ..?**

ఈసారి ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి కూడా ముహూర్తంగా నిర్ణయించడంతో ప్రభుత్వం ఈ మార్పు చేసింది. ఇప్పటికే ఈ పథకం అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ పథకం అమల్లో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ఇవాళ పూర్తి మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ఇక ఈ పథకంలో అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న పరిహారం కూడా ప్రకటిస్తే ఆయా వర్గాలు కూడా సంతోషంగా ఉండే అవకాశముంది.


జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి